మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నీళ్లు నిలిపి... పొలాలకు మలిపి..!

ఒకప్పుడు తాగడానికి కూడా నీళ్లు దొరకని ప్రాంతం..ఎక్కడ చూసినా బీళ్లు వారిన పొలాలు..ఎడారిని తలపించేలా చెరువులు, నెర్రెలు బారిన నేలలతో..బోసిపోయిన ఊర్లతో నిర్మానుషంగా కనిపించేవి..ఎవరిని కదిలించిన సాగు, తాగు నీరు ఊర్లు విడిచిన బాధలే..ఎక్కడ విన్నా అవే ముచ్చట్లు..ఇదంతా ఎప్పుడో 20,30ఏండ్ల కిందటి ముచ్చట కాదు..2014 వరకు ఎక్కడ వేసిన గొంగడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా గ్రామాల పరిస్థితులు ఉండేది..ఎక్కడ చూసినా ఆకలి,అప్పుల చావు డప్పేలు వినిపించేవి. అయితే ఒక్కసారిగా పరిస్థితి మారింది. స్వరాష్ట్రంలో ఆకలి చావులకు, అప్పుల బాధలకు తెరదించింది సర్కార్. ఒక విజన్ ఉంటే నాయకుడు ఉంటే ఎంతలా మార్పు తీసుకురావొచ్చో చేసి చూపించారు..పెద్దసారు కేసీఆర్ అదేబాటలో ఎమ్మెల్యే ఆల నడుస్తూ దేవరకద్ర నియోజకవర్గ రూపు రేఖలు మార్చారు.

- జలకళను సంతరించుకున్న 27చెక్‌డ్యాంలు
- నిండుకుండలను తలపిస్తున్న చెరువులు
- పెరిగిన భూగర్భజలాలు..
- యువ ఇంజనీరుగా మారి.. సాగును పండుగల మార్చిన వైనం
- వేల ఎకరాలు సాగులోకి వచ్చిన తరుణం
- సత్ఫలితాలిస్తున్న ఎమ్మెల్యే ఆల మంత్రాంగం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఎటు చూసినా పచ్చదనం., నీళ్లతో నిండుకుండల్లా కనిపించే చెరువులు దర్శనమిస్తున్నాయి. ఇందంతా కేవలం ఏడేండ్లలోనే సాధ్యం అయిందంటే ఆశ్చర్యపోవాల్సింది. నెర్రెలు బారిన నేలలు నవ్వేలా చేశాడు..బీడువారిన పొలాల్లో బోర్లు దుంకేలా చూశారు..కరువునేలల్లో సిరుల పంటలు పండేలా మార్పు తీసుకొచ్చారు. నాయకుడంటే విజన్ ఉండాలని, దానికి అనుగుణంగా అడుగులు వేయాలని చూసి చూపించాడు. అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేశారు. మార్పు ఎవలా ఉంటుందో చూసి చూపించారు. దేశస్థాయిలో చూపును ఆకర్షించారు.

**రూ.170కోట్లు..27 చెక్ డ్యాం..**

వలసలు, ఆకలి చావులు, ఆత్మహత్యలకు సాగునీరే ప్రధాన కారణమని గుర్తించిన ఎమ్మెల్యే ఆల ఆ దిశగా అడుగులు వేశాడు. నీళ్ల ఎలా ఒడిసిపట్టాలో తెలుసుకున్నాడు. ఉన్న నీటిని ఎలా నిల్వ చేయాలో ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించారు. రూ.170 కోట్లు మంజూరు చేసుకొచ్చి యుద్ధప్రాతిపదికన ఎండా కాలంలో 27చెక్ డ్యాంలను పూర్తి చేయించారు. వర్షాకాలంలో వాగుల్లో పారే నీటిని ఒడిసిపట్టి కృష్ణా జలాలను వాగుల్లోకి మళ్లించారు. తద్వారా దాదాపు 4వేలకు పైగా వ్యవసాయ బోర్లు, రీచార్జి అయ్యాయి. నేడు ఎక్కడ చూసినా చెక్ డ్యాం పొడవునా నీళ్లు నిల్వఉండడంతో జలకళను సంతరించుకున్నది. రెడు పంటలకు ధోకా లేకుండాఅయింది.

**ఇదీ చెక్ డ్యాంల ప్రణాళిక..లెక్క**

అడ్డాకుల మండలం గౌరిదేవిపల్లిలో రూ.4కోట్ల 90లక్షలతో చెక్ డ్యాం ఏర్పాటు చేశారు. దీంతో గౌరిదేవిపల్లి, కొమిరెడ్డిపల్లిలో 200 ఎకరాలు సాగులోకి వచ్చింది. పొన్నకల్‌లో రూ.20కోట్ల 50లక్షలతో చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగా పొన్నకల్, రాచాల, కన్మనూర్, వర్నె గ్రామాల్లో వెయ్యికిపైగా ఎకరాలు సాగైంది. సీసీకుంట మండలం లాల్‌కోట చెక్‌డ్యాంను రూ.4కోట్ల,90 లక్షలతో పూర్తి చేయగా వానకాలంలో నీటి నిల్వ చేయడంతో

**దేవరకద్ర నియోజకవర్గంలో ఐదేండ్ల సాగు వివరాలు**

| సంవత్సరం | ఖరీఫ్ | రబీ (ఎకరాల్లో) |
|---|---|---|
| 2018 | 23500 | 14350 |
| 2019 | 28721 | 23822 |
| 2020 | 41660 | 43314 |
| 2021 | 58602 | 35830 |
| 2022 | 65162 | |

-మిగతా4లో..



## రోడెక్కిన సర్పంచ్‌లు ప్రభుత్వ తీరుపై రాస్తారోకో..!



31ఎంబిఎన్‌ఆర్ 19: నిరసన తెలియజేస్తున్న సర్పంచ్‌లు

**మహ్మదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల ఎక్స్ రోడ్ శనివారం ఉమ్మడి గండీడ్ మండలం సర్పంచ్‌లు రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు నిరసనగా సర్పంచ్‌లంతా నంచర్ల ఎక్స్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. సీఎం డౌన్ డౌన్ కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి పిలుపునిచ్చిన పరిగి మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులను కొత్తగా ఖాతాలు తెరిపించి 10 శాతం పంచాయతీ ఖాతాలో జమచేసింది. కానీ సర్పంచ్‌లకు కనీస సమాచారం ఇవ్వకుండా 15వ ఆర్థిక సంఘం నిధులను బదిలీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి సాధ్యమని భావించిన పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకుని వచ్చిన మహానుభావుడు రాజీవ్‌గాంధీ అని తెలిపారు. గ్రామ పంచాయతీలో చేసిన పనులకు సకాలంలో బిల్లులు రావడం లేదని గ్రామ సర్పంచ్‌లు అప్పులు చేసి వడ్డీలు కట్టలేకుండా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వచ్చిన సర్పంచ్‌లందరు తమ తమ బాధలను వివరించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ. రాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సర్కార్‌పేట సర్పంచ్ జితెందర్‌రెడ్డి, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వెన్నచెడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, నంచర్ల సర్పంచ్ కెఎం అనసూయ నారాయణ, ఎల్కచెరువు తండా సర్పంచ్ దేవిబాయి శంకర్‌నాయక్, రంగారెడ్డిపల్లి సర్పంచ్ లక్ష్మిదేవమ్మ, బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత..

జాగీర్దార్ కాల్వ ద్వారా 4వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి



రైతులతో వేరుశనగ పంటలో కూర్చు ముచ్చటిస్తున్న మంత్రి



జాగీర్‌దార్ కాల్వకు సాగునీరు విడుదల చేస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** జాగీర్ కాల్వ ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో జాగీర్‌దార్ కాల్వకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎత్తయిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళికతో సాగునీరు అందిస్తామని తెలిపారు. చుట్టు నీరు ఉన్నా పొలాలకు నీరందక రైతులలో నిరాశ ఉండేదని, రైతుల విజ్ఞప్తి మేరకు అడవిలో నీటికి అడ్డుకట్ట వేసి నీళ్ల మళ్లింపు జరుగుతుందని అన్నారు. 4,5 కీమీ మేర కాల్వలు తవ్వి సాగునీటి వసతి కల్పన చేసినట్లు మంత్రి తెలిపారు. రైతు శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని వందేళ్ల క్రితం నాటి జాగీర్ కాల్వకు పున:జీవం కల్పించినట్లు ఆయన తెలిపారు. 4.5 కీమీ లో జాగీర్ దార్ కాల్వ కింద 4వేల ఎకరాలకు సాగునీరు అందనున్నాయని అన్నారు. కాల్వ కింద భూమి కోల్పోయిన రైతులందరికి త్వరలో పరిహారం ఇప్పిస్తామని, జాగీర్‌దార్ కాల్వతో బుద్దారం, పొలికెపాడు, చెన్నూరు గ్రామాలు, 4తాండాలు, గోపాల్‌పేట శివారు రైతులకు లబ్ధిచేకూరుతుందని అన్నారు. రైతే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం ఇస్తూ సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరు అందిస్తుందని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయనికి తొలి ప్రాధాన్యత ఇచ్చి రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంట్ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.

సాగునీటి రాకతె గ్రామాలకు వలసలు తిరుగుముఖం పట్టాయని 8ఏళ్ల తెలంగాణ గ్రామాలలో మార్పు మొదలైందని అన్నారు. భవిష్యత్‌లో దేశానికి దిక్సూచిలా నిలుస్తాయని అన్నారు. రైతు బంధు రైతుల ఖాతాలలో జమ, రైతు భీమా పథకం, సాగునీటి వసతులపై రైతులతో వేరుశనగ పొలంలో మంత్రి మాటా ముచ్చట నిర్వహించారు.

## జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర 2023 సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. 2023 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలో ప్రయాణించాలని అకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక, విద్య, వైద్య పరంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చాలా నోటిఫికేషన్లు జారీ చేసిందని, యువత కష్టపడి చదివి అత్యధిక ఉద్యోగాలు పొందాలన్నారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. రాబోవు రోజుల్లో కరోనా మహమ్మారిని తరిమికొట్టే విధంగా మాస్క్ ధరించి ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**రాజాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం అయ్యప్పస్వామిపై ఓయూ విద్యార్థి బైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలపై జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పందించారు. హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సమాజంలోని వ్యక్తులు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా వారిని రెచ్చగొట్టేలా మాట్లాడకూడదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి మతవిద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా, వ్యవహరించినా సరే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు.

## అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయాలి..

విద్యాశాఖలో తొలిమెట్టు కార్యక్రమం అభినందనీయం..
విద్యార్థులు సాధించాల్సిన లక్ష్యం పట్ల ఆత్మవిశ్వాసం కలిగిఉండాలి..
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



తొలిమెట్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** విద్యార్థులకు విషయం నేరుగా అర్థమయ్యేలా అధ్యాపకులు వివరించి చెప్పాలని ఎప్పటికప్పుడు, టీచింగ్, లెర్నింగ్ , టెక్నిక్ లను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం గోపాల్‌పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల అవగాహన సంగ్రహణ శక్తిని బట్టి బోధన ఉండే విధంగా అధ్యాపకులు బోదించాలని, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇంటర్, డిగ్రీ స్థాయిలో కూడా విద్యాశాఖలో తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదివిన వారిలో కూడా ప్రాథమిక అంశాలపై అవగాహన ఉండడం లేదని ఆయా రంగాలలో అందివస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న కసి ఉండాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే రాబోయే తరాలకు బలమైన పునాదులు పడాలని సాధించాల్సిన లక్ష్యం పట్ల ఆత్మవిశ్వాసం ఉండాలని అన్నారు. ప్రతి 10వేల మందికి సగటున 44మంది వైద్యులు ఉండాలనిఈ సగటున అమెరికాలో కూడా వైద్యులు లేరని ఆయన తెలిపారు. దేశంలోని కేరళలో ప్రతి 10వేల మందికి 40మంది వైద్యులు ఉన్నారని తెలిపారు. భవిష్యత్‌లో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండబోయేది తెలంగాణ రాష్ట్రం ఉంటుందని పాలనలోనే కాదు అన్ని రంగాల్లో తీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల రేవల్లి, గోపాల్‌పేట మండలాల స్థాయి బోదనాభ్యాసన సామాగ్రి మేళా ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు.



పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫ్రెయిర్ లో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి



విద్యార్థినికి నగదును అందజేస్తున్న మంత్రి, డీఈఓ

## పార్టీ పటిష్టం కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మన్ననలు పొందాలి
- ముచ్చటగా మూడోసారి ఎగిరేది గులాబీ జెండానే
- అచ్చంపేటను అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తా
- వేలకోట్ల నిధులతో అచ్చంపేటలోని ప్రతి గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



కార్యక్రమానికి హాజరైన ప్రజలు

**అచ్చంపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ పటిష్టం కోసం నిబద్ధతతో పనిచేసి ముందుకు పోవాలని బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గంలోని షమ్స్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమం అందని ఇల్లు లేదని ప్రతి ఒక్క కుటుంబంలో కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏదో ఒక సంక్షేమ పథకం ఉంటుందని వారు గుర్తు చేశారు. గ్రామాల్లో టిఆర్‌ఎస్ పార్టీ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తూ పార్టీ పటిష్టం కోసం ప్రజల్లోకి వెళ్లాలని వారు కోరారు. గ్రామాలలో పార్టీ కమిటీలను, ముఖ్యంగా మహిళ కమిటీలను ఏర్పరచుకుని వారి అభివృద్ధి కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. గ్రామాల్లో సిసి రోడ్లు, మహిళ భవనాలు, యూత్ భవనాలు, పలు వర్గాల కమ్యూనిటీల నిర్మాణంకోసం ప్రణాళిక చేయాలని అందుకు నిధులతో పనులను చేపట్టి గ్రామాల్లో అభివృద్ధిని మరింత పటిష్టం చేసుకుందామని వారు కోరారు. త్వరలో అచ్చంపేట నియోజకవర్గానికి 90 వేల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం ముందుకు పోతున్నామని వారు తెలిపారు. నల్లమల ప్రాంతంలో అన్ని రంగాల అభివృద్ధి పరచడం కోసం కృషి చేస్తూ అటు రైతులకు సాగునీరు, యువకులకు క్రీడలకు కావాల్సిన క్రీడా రంగాల్లో అభివృద్ధి పరచడం కోసం కృషి చేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ నర్సింహగౌడ్, వైస్ ఛైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, అన్ని గ్రామాల, మండలాల ఎంపిపి, జడ్పీటిసి, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తనగౌడ్ ఉన్నత చదువుకు ఎమ్మెల్యే ఆర్థికసాయం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** బిజనపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన ఆనందగౌడ్ కుమార్తె కీర్తన గౌడ్ ఉన్నత చదువుల్లో భాగంగా హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకోవడానికి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇబ్బందులు పడుతున్న తరుణంలో... స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే కీర్తన ఉన్నత చదువులకై రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఆనంద్ గౌడ్‌కు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందించారు. కీర్తన విద్యాభ్యాసానికి తాను అండగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కీర్తన విద్యాభ్యాసానికి సహకరించిన ఎమ్మెల్యేకు కీర్తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నాయకులు యాదవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎండీ.ఖధీర్ తదితరులు ఉన్నారు.

## సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ



**కల్వకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 13వ వార్డులోని విద్యానగర్, బ్రహ్మంగారి దేవాలయం ముందు సీసీ డ్రైన్, స్లాబ్ నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మంజుల రాఘవేందర్‌గౌడ్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మురుగు నీరు కాల్వ సరిగ్గా లేనందున, రోడ్డు ఇరుకున్న ఉన్నందున కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ డ్రైన్, స్లాబ్ నిర్మాణ పనులు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాణ్యతగా పనులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖరాచారి, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** గత రెండు రోజుల క్రితం అయ్యప్పస్వామిపై ఓయూ విద్యార్థి భైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, సమాజంలోని వ్యక్తులు ఇతర మతస్థుల మనోభావాలు దెబ్బతీసేలా, వారిని రెచ్చగొట్టేలా మాట్లాడకూడదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరు మాట్లాడిన ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల రథాన్ని ప్రారంభించిన సర్పంచ్ భూపతిరెడ్డి



**వెల్దండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** స్త్రీవిద్య విముక్తి కోసం, అనగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన విప్లవకారిణి సావిత్రి బాయి పూలే అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జనవరి 3వ తేదీన కల్వకుర్తి పట్టణంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ జయప్రకాష్, ఉత్సవాల కమిటీ సభ్యులతో కలిసి సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పోస్టర్ విడుదల చేసి రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ 1848 జనవరి 1న పూణెలో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారని, మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించి సత్య ఓదక్ సమాజ్ అనే ధార్మిక సంస్థను దంపతులిద్దరు స్థాపించి సమరభేరి మోగించారన్నారు. కార్యక్రమంలో శశికుమార్, వెంకటేష్ ముదిరాజ్, మట్ట నిరంజన్‌గౌడ్, శేఖర్, దేవేందర్, ఈశ్వర్, నూకం వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## రెడ్డి సేవా సమితి మండల నూతన కమిటీ ఎన్నిక



**వెల్దండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో శనివారం పసుల శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండల రెడ్డి సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా యెన్నం కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ధ్యాప వెంకట్‌రెడ్డి, సలహాదారులుగా యెన్నం భూపతిరెడ్డి, చిమ్ముల తిరుపతిరెడ్డి, యెన్నం చంద్రమోహన్‌రెడ్డి, వై.విజయేందర్‌రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా తలసాని వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ఎనుముల రాజేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు పందెం రమేష్‌రెడ్డి, చింతల మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గోలి రాజేందర్‌రెడ్డి, వి.కృష్ణారెడ్డి, చల్లా ముత్యాల్‌రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, చిమ్ముల ప్రశాంత్‌రెడ్డి, శ్యాంపురి నర్సింహ్మారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల రెడ్డి సేవా సమితి కమిటీని శాలువాలతో సన్మానించి అభినందించారు.

## భైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

**విశ్వహిందూ పరిషత్ రాజాపూర్ మండల అధ్యక్షుడు వాసరాము**



**రాజాపూర్,డిసెంబరు31ప్రభాతవార్త:** పవిత్రమైన హిందూ దేవతలను దూషిస్తూ ఘోరంగా అవమానించిన దుర్మార్గుడిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు వాసరాము ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శనివారం వాసరాము ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సందర్భాలలో హిందూ సంస్కృతిని, సంప్రదాయాలను దేవి, దేవతలను కించపరుస్తున్న అనేక సంఘటనలు జరుగుతున్నాయని, అయ్యప్ప స్వాములను కానీ, ధర్మాన్ని కానీ, సంప్రదాయాలను కానీ కించపరుస్తున్న విధానం చూస్తుంటే ఈ హిందూ మతానికి, ధర్మానికి సాంప్రదాయాలకు, సంస్కృతికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. భైరి నరేష్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్రం మొత్తం ప్రజలు ఆవేశానికి లోనవుతున్నారని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని, ఆ మీటింగ్‌కు హాజరై స్టేజ్‌పై ఉండి సపోర్టుగా నిలిచిన వాళ్లపై ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని వాసరాము డిమాండ్ చేశారు.

## భైరి నరేష్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి

**రాజాపూర్ ఎస్సైకి వినతి పత్రం అందజేసిన అయ్యప్ప స్వాములు**




**రాజాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** హిందూ దేవుళ్లపై, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజాపూర్ మండల సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. భైరి నరేష్‌పై కఠిన చర్యలు తీసుకుని తిరిగి ఇలాంటి పదజాలం ఎవరు వాడకుండా చూడాలని రాజాపూర్ మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల అయ్యప్ప గురుస్వాములు రామకృష్ణగౌడ్, వనపర్తి నర్సింలు, కురుమూర్తి, నాగేష్ రెడ్డి, ఆర్. శేఖర్, భరత్‌గౌడ్, విష్ణు, హరిబాబు, చారకొండ సత్యం, శ్యాంసుందర్‌రెడ్డి, సున్నపు శ్రీనివాసులు, శరత్‌కుమార్, రాజాపూర్ మండల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్పీటీసీ అనురాధ జన్మదిన వేడుకలు



**అచ్చంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లమల్ల ప్రాంతంలోని ఉమమహేశ్వర దేవాలయంలో డాక్టర్ అనురాధ వంశీకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజా వైద్యురాలు, సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ జన్మదినం వేడుకలు అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించడం ఎంత శుభసూచికమన్నారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేయగా వివిధ మండలాల్లో పండ్లు, కేకులు కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, సునితరెడ్డి, చిట్టెమ్మ, సంధ్య, జగన్, శారదమ్మ, వెంకట్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాసులు, రామనాథం, సుశీలమ్మ, భగత్‌సింగ్, భరత్‌కుమార్, రాజగోపాల్, యుగేందర్, పవన్, కృష్ణ, అజయ్, ఖాదర్, రవీందర్, హన్మంతు, గణేష్, అంజి, జైపాల్, అజీమ్, రాజు తదితరులు ఉన్నారు.

# పుష్కరాలకు వట్టెం వెంకన్న ఆలయం ముస్తాబు..!

**వైకుంఠ ఏకాదశి నూతన సంవత్సర దర్శనానికి ఏర్పాట్లు పూర్తి**

**ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు**



విద్యుత్ దీపాలతో అలంకరించిన వట్టెం వెంకన్న ఆలయం

**బిజినేపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త :** తృతీయ పుష్కరాల నిర్వహణకు వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. ప్రతి ఏటా నిర్వహించే పుష్కరాలలో భాగంగా ఈ ఏడాది దేవస్థానం మూడవ పుష్కరోత్సవాలను పురస్కరించుకుని దేవస్థాన ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శీఘ్రంగా జరుగుతున్నాయి. పలువురు దాతల సహకారంతో దినదిన ప్రవర్తమానంగా వెలుగొందుతున్న వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు విచ్చేసే వేలాదిమంది భక్తుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో భాగంగా ఫినిక్స్ కంపెనీ సౌజన్యంతో 50 లక్షల రూపాయలతో దేవస్థానం ఆవరణలో సోలార్ విద్యుదీకరణ పనులు, 10 లక్షలతో విశాలమైన పైకప్పు 15 లక్షల ఖర్చుతో ప్రధాన ఆలయం ముందు భాగంలో సుందరీకరణ పనులు పూర్తి చేశారు. మెగా ఇన్‌ఫ్రా కంపెనీ వారి సౌజన్యంతో సుమారు 80 లక్షల రూపాయలను వెచ్చించి విశాలమైన పార్కింగ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు నిధుల నుంచి పది లక్షల రూపాయల ఖర్చుతో సిసి రోడ్డు నిర్మించారు. అలాగే 50 లక్షల రూపాయల వ్యయంతో హెచ్ఈసి కంపెనీ సౌజన్యంతో అర్చకులకు రెండు నివాస గృహాలను నిర్మించారు. దేవాదాయ శాఖ మంజూరు చేసిన 50 లక్షల రూపాయల నిధులతో పాటు బిజిఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా వారి 10 లక్షల రూపాయలతో దేవస్థాన ప్రాంగణంలో ఉన్న పాత కళ్యాణ మండపంను పునరుద్ధరించి ఆధునీకరించారు. వాస ఈశ్వరయ్య, హకీం మురళి, మిడిదొడ్డి రాము సోదరులు, బుచ్చయ్యల సౌజన్యంతో 15లక్షలతో దేవస్థాన సముదాయం యావత్తు రంగులు వేయించారు. ఇవే కాకుండా నిత్యాన్న సత్ర కమిటి, దేవస్థాన అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఇతర పనులు కూడా చేపడుతున్నారు.

## గురుకుల పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేత...



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలకు శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రూ.50వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టు వదలకుండా కల్వకుర్తి పట్టణానికి ఎస్టీ గురుకుల పాఠశాలను మంజూరు చేయించారని ఆయన గుర్తు చేశారు. గురుకుల పాఠశాలకు సంబంధించిన మౌళిక సదపాయాలు ఏర్పాటు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎస్టీ గురుకులం కల్వకుర్తికి మంజూరైనప్పుడు భవన నిర్మాణం కోసం స్థలం లేకపోతే వారి సొంత పొలంలో నుంచి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి గురుకుల పాఠశాల ఏర్పాటుకు కారకులైన మహానుభావుడు కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధకరమని పీఏసీ ఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డితో కలిసి చాలా తక్కువ కాలమే పనిచేశాను కానీ ప్రజా సేవ ఏ విధంగా చేయాలో నేర్చుకున్నానని మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం పేర్కొన్నారు..అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కీర్తిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు స్థలాన్ని కేటాయించి గురుకులం స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు దైవంగా మారిన మహానుభావులు మాజీ ఎమ్మెల్యే కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డి కుమారుడు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కల్పనకైన ముందుండి సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోజిరెడ్డి, బాలునాయక్, సైదులుగౌడ్, నాయకులు మక్బుల్, ముక్రం, గౌస్, మాధవరెడ్డి, ఉపాధ్యాయులు విజయ, శైలజ, లాలు, ఉదయ్, శ్రీధర్, సంజు, వరుణ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టలు దుర్మార్గమైన చర్య...



పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పోలీస్ రిక్రూట్‌మెంట్ సెలక్షన్‌లో చేపడుతున్న ప్రభుత్వ తీరుపై యువజన కాంగ్రెస్ చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని తలపెట్టగా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలన అంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఉందని, యువత ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసి లక్షల రూ॥లు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకొని పోలీస్ నిరుద్యోగులకు ఎన్నో అకాంక్షలు పెట్టి వారి ఆశలు, అడియాశలు చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. పోలీస్ నిబంధనలు కాకుండా కేసీఆర్ నిబంధనలతో ఉద్యోగాలను ఎంపిక చేసుకుంటున్నారని, సెలక్షన్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీనికి నిరసనగా నిరుద్యోగులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం అక్కసుతో అణిచివేయాలని చూస్తుందన్నారు.అందుకే ముందస్తు అరెస్టలతో ఆందోళనలు కోరుకుంటుందని, ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ పోరాట పటిమను ఆపదని ఆయన అన్నారు. అరెస్ట్ చేసిన కాంగ్రెస్ నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్‌గౌడ్, బాలరాజు, జంగయ్యగౌడ్, మాలిక్, సల్మాన్, శ్రీహరి, నరేష్ తదితరులు ఉన్నారు..

## పోలీస్ అధికారులకు ఘన సన్మానం..

**- రాష్ట్ర స్థాయిలో ఉప్పునుంతల, అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్‌ల రికార్డు... - టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య**




అమ్రాబాద్ ఎస్ఐని సన్మానిస్తున్న డాక్టర్ మోపతయ్య

**అచ్చంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారుల పనితీరు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో స్టేషన్లకు వచ్చే ప్రజలకు సేవ చేయడం, పోలీస్‌స్టేషన్ల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి అవార్డుల్లో ఎంపిక చేసిన వాటిలో అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల, అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంతో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య పోలీస్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందగా, అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్‌లో 5వ స్థానంలో నిలువడం అచ్చంపేట ప్రాంతానికే గర్వకారణమన్నారు. జిల్లా స్థాయిలో ఉప్పునుంతల మొదటి స్థానంలో, అమ్రాబాద్ 2వ స్థానంలో నిలువడంతో సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పోలీసులుంటే ప్రజలకు అందనంత దూరంలో ఉండేవారని, ప్రస్తుతం పోలీసులు ప్రజలతో అత్యంత సన్నిహితంగా నెలకొలుతున్నారన్నారు. ఉప్పునుంతల, అమ్రాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల పనితీరుతో పాటు సిబ్బంది పనితీరు శుభపరిణామమన్నారు.పోలీసులు మరింత చాకచక్యంగా వ్యవహరిస్తూ సత్సంబంధాలు కొనసాగిస్తూ మరింత సేవలు అందించాలని ఆయన కొనియాడారు. పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందిని మోపతయ్య శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లేష్, సత్యనారాయణ, విష్ణు, శ్రీనివాస్, నిరంజన్, ఇస్మాయిల్, పరమేష్, అశోక్, మధు, బాబు, ఫయాజ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా...

- అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటా...
- నల్లమల్లలో బీజేపీ జెండా ఎగురవేస్తాం...
- మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం
- బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్ భీమా

**వంగూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో వెనుకబడిన ప్రజలను చైతన్యవంతులను చేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేస్తానని బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా అన్నారు. శనివారం వంగూరు మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శ్రీశైలం తల్లి సుక్కమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీకాంత్ భీమా చౌదర్‌పల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వంగూరు మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న అమాయక ప్రజలను పాలకులు మాయమాటలు చెప్పి మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలి విలాసాలకు మక్కువ చూపుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధికి అమడదూరంలో చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఈ ప్రాంతాన్ని మరోసిద్ధిపేటగా మారుస్తానన్న హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి పర్చకుండా పాలకులు అభివృద్ధిని కుంటు పట్టిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అధిస్తున్న నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు అందిస్తే గ్రామాలు సస్యశ్యామలంగా మారుతాయని, పాలకులు స్వలాభాల కోసం ఆరాట పడుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో పాలకులు చేపడుతున్న అవినీతి, అక్రమాలను ఎండగట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అచ్చంపేట గడ్డపై బీజేపీ జెండా ఎగురవేసి బీజేపీ సత్తా చాటుతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, భీమయ్య, పరమేష్, రాజు, వసంత, వెంకటేష్, నరేష్, రాజు, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పోల్కంపల్లి రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



గ్రామ రజక సంఘం నూతన కమిటీ

**వంగూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామ రజక వృత్తిదారుల సంఘం నూతన కమిటీని శనివారం ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, కృష్ణయ్య, గోపాల్, ఆంకు సురేందర్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా కాశీనాథం, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా రాములు, కృష్ణయ్య, గణేష్, మహిళా అధ్యక్షురాలుగా శ్రీలత, సంధ్య, అలివేలు, కోశాధికారిగా వెంకటయ్య, చిన్న జంగయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మహేష్, శ్రావణ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రజక సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు, పగిళ్ల సత్యం, అశోక్, గ్రామ సంఘం నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి బోధన అభ్యాస సామాగ్రి మేళా

**ముఖ్య అతిథిగా పాల్గొని మేళాను ప్రారంభించిన గ్రామ సర్పంచ్**



**రాజాపూర్,డిసెంబరు31 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్‌లో, జూనియర్ కళాశాల వసతిగృహం పాఠశాలలో జరిగిన టిఎల్ఎం మేళాను మండల ఎంఈఓతో కలిసి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ప్రారంభించారు. కార్యక్రమంలో మండలానికి సంబంధించిన ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా విద్యాబోధన చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ మేళాలో బోనాల పండగ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సహాయం



**రాజాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలో గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు (58) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధారా రమేష్, మాజీ సర్పంచ్ జీవుల బ్రహ్మచారి, వేమారెడ్డి, టిఆర్ఎస్ మహిళలు సుజిత, శంకరమ్మ, లక్ష్మమ్మ, శివమ్మ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం దారికి మరమ్మతులు చేయించిన బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి



**రాజాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** గత సంవత్సరం రోడ్డుపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతండడంతో బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ఆలోచించి పాతరోడ్డును లెవల్ చేసి ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం తర్వాత ఒక్క పమాదం కూడా జరగకపోవడం గమనార్హం.

## రెండు బైక్‌లు ఢీ... ముగ్గురికి తీవ్ర గాయాలు

**వెల్దండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ సమీపంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చెర్కూర్ గ్రామానికి చెందిన అలీలొద్దిన్ తన కుమార్తెను తీసుకొని వెల్దండకు వస్తున్న తరుణంలో, ఉబ్బల గట్టు తండా గ్రామ పంచాయతీలోని జానలగట్టుతండాకు చెందిన తౌర్యానాయక్ తన బైక్ మీద రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి...

**-బీజేపీ నాయకుల ఆర్థిక సహాయం**

**అచ్చంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** అమ్రాబాద్ మండలం వెలుమపల్లి గ్రామానికి చెం దిన చారకొండ స్వర్ణ ప్రవసం సందర్భంగా వైద్యం అందక, ప్రభు త్వం పట్టించుకోకపోవడంతో ఓ పసిప్రాణం, నిండు ప్రాణం పోగొట్టుకున్న కుటుంబానికి బీజేపీ నియోజకవర్గ నాయకులు సతీష్ మాదిగ రూ.5వేల ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం అమ్రాబాద్ మండల బీజేపీ నాయకులతో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించాలని డిమాండ్ చేశారు. ప్రసవం వికటించి స్వర్ణ మృతి చెందినట్లు, మరో గర్భిణీ మహిళ మృతి చెందకుండా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అమ్రా బాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చి గైనకాలజిస్ట్ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నల్లమల ప్రాంతంలోఅమాయక ప్రజలకు వైద్యం, విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాజు, శ్రీనివాస్, అనిల్, రామస్వామి, రాముయాదవ్, నరేష్ ఉన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐలో చేరండి...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐలో చేరాలని జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 53వ అవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ జెండావిష్కరణ గావించారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రనగరంలో డిసెంబర్ 30, 31 తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని, అధ్యయనం అనే పోరాట నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, బన్ని, విఘ్నేశ్వర్, చందు తదితరులు ఉన్నారు.

## అధైర్య పడవద్దు... అండగా ఉంటా...

**- మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం**
**- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య**

**వంగూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పుట్టిన ప్రతి జీవికి మరణం తప్పదని, పుట్టక, మరణాలు సమాజంలో నిరంతర ప్రక్రియ అని, మృతుడి కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. వంగూరు మండల పరిధిలోని కోనేటిపూర్ గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్యశనివారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త బుచ్చయ్యకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట విజయ్, శ్రీనివాస్, ఫయాజ్, రాజేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి సహస్ర ఆకు పూజ..

**ఆలయంలో మారుమోగిన హనుమాన్ నామస్మరణ..**

**జల్లాఘనపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కమ్మరి గేరి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో శనివారం ఆంజనేయ స్వామి మాలధారణ భక్తులు హనుమాన్ నామస్మరణ ను మారుమోగించారు. ఆంజనేయస్వామి భక్తుడు గోనెల శ్రీనివాసులు స్వామి వారికి సహస్ర తమలపాకుల పూజను చేసి చేస్తూ భక్తి తన్మయత్వంతో మునిగిపోయారు. ఆలయంలో సుందరంగా అలకరించి స్వామి వారి పూజలు భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



భక్తులు అఖండ భజనలు చేస్తూ స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, జడ్పీటీసీ సామ్యా నాయక్, వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, టీఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షులు విక్రమ్ సింగ్, సింగిల్‌విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బుచ్చిబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంఘర్షణ యాత్ర పోస్టర్లు విడుదల..

**కొత్తకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తుఫాన్, ఆటో డ్రైవర్ల కార్మికుల సంఘర్షణ పోస్టర్లను శనివారం పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ మాట్లాడుతూ ఆర్టీసీ ని పరిక్షించాలని మోటర్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని, కేరళ రాష్ట్రంలో సవారి యాప్ తరహాలో దేశ వ్యాప్తంగా తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు.



ప్రమాద భీమా సౌకర్య పదిలక్షలు ఇవ్వాలని అన్నారు. జనవరి 5వ తేదీన కొత్తకోటకు సంఘర్షణ యాత్ర వస్తుందని అన్నారు. ఈ యాత్రను కార్మిక అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలన్నారు. అనతరం పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో కురుమూర్తి, ఉమ శంకర్, లక్ష్మణ్, వినోద్, ఆసిఫ్, శ్రీను, గోవిందు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు..

**శ్రీరంగాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ దానికి నిరసనగా శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఛలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. పురుషోత్తం యాదవ్



ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం జరిగింది. పోలీస్ రిక్రూట్‌మెంట్ పాత పద్ధతిని కొనసాగిస్తూ ఇప్పుడు నష్టపోయిన ప్రతి ఒక్క అభ్యర్థికి న్యాయం చేయాలని, చనిపోయిన ప్రతి అభ్యర్థికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.

## పెబ్బేరు యూత్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టు..

**పెబ్బేరు, డిసెంబర్31 ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నియమకాల అవకతవకలపై శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఛలో ప్రగతి భవన్ పిలుపునివ్వడం జరిగింది. ఈ ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరిన పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉదయం 5గంటలకు తమ నివాసాల వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం



జరిగింది. యువకుల భవిష్యత్ కోసం యూత్ కాంగ్రెస్ పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అరెస్టులతో అణచివేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు
## ప్లాస్టిక్ కవర్లను నిషేదించాలి..

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలి..**

**జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ కవర్లను నిషేదించి, బట్ట సంచులను ఉపయోగించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ఆవరణలో ప్లాస్టిక్ కవర్ల నిషేదం పై వర్తక సంఘం సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక కవర్ల వాడకాన్ని నిరోధిస్తూ, ప్లాస్టిక్ కి బదులుగా తొలిసారి కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్ ఓడీఓ రూపొందించిన బయోడిగ్రేడబుల్ కవర్లను వినియోగించాలని ఆయన తెలిపారు. డీర్డాఓ శాస్త్రవేత్త డాక్టర్ వీరభద్రం ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు బాద్యతగా భావించాలని అప్పుడే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమమైన పర్యావరణాన్ని అందించాలని అన్నారు.

## మంత్రి దృష్టికి దివ్యాంగుల సమస్యలు..

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు తీసుకెళ్లారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులు వారి సమస్యలను మంత్రికి వివరించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మామీ ఇచ్చిన్నట్లు ఆయన



పేర్కొన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు ఉన్నారు.

# రేషన్ ఫిర్యాదును పరిష్కరించాలి..

**మాజీ సర్పంచ్ సీపీఐ కార్యవర్గ సభ్యులు కళావతమ్మ**



**వనపర్తి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** కేతెపల్లి గ్రామంలో ఉన్న రేషన్ షాపుల దూరంతో ప్రజల ఇబ్బంది, భగత్‌సింగ్ నగర్‌లో క్రొత్త రేషన్ షాపు అవసరం పై ఇచ్చిన ఫిర్యాదు ఆజాదీ కా అమృత్ కాల్ మహోత్సవ్‌లో భాగంగా పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ పి.కళావతమ్మ కోరారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఊరు ఒకటిన్నర కీమీ దూరం పెరిగిందని అంత దూరం వెళ్లి రేషన్ తెచ్చుకోవడం లబ్దిదారులకు అవస్థగా మారిందని తెలిపారు. కేతెపల్లి విస్తరించిన ప్రాంతం భగత్‌సింగ్ నగర్‌లో షాపు ఏర్పాటు చేయాలని గతంలో డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి కి లబ్దిదారుల సంతకాలతో వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. డిసెంబర్ నెల 13వ తేదీన తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ యేసయ్యకు వినతిపత్రం ఇచ్చామని అన్నారు. కానీ చర్యలు లేవని అన్నారు. ఆజాదీ కా అమృత కాల్ లో భాగంగా కేంద్ర బృందం త్వరలో రేషన్ షాపులను సందర్శించి మౌలిక వసతులు, ఫిర్యాదులను పరిశీలిస్తుందని జిల్లా అధికారులు తాజా గా ప్రకటించారని తెలిపారు. ఇప్పుడైనా తమ ఫిర్యాదుపై చర్య తీసుకోవాలని అన్నారు. 1979లో రేషన్ దుకాణాల వ్యవస్థ ఏర్పాటు జరిగిందని, ఈ నాలుగున్నర దశాబ్దాల్లో జిల్లాలో పలు గ్రామాలు విస్తరించాయని జనాభా పెరిగిందని, రేషన్ కార్డులు పెరిగాయని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల సంఖ్య, పంపిణీ షాపుల అందుబాటు పై పలు ఫిర్యాదులు వినిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక సర్వే చేపట్టి లబ్దిదారుల అభిప్రాయం సేకరించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీఎల్ఎమ్ అమలుకు ప్రత్యేక గ్రాంటును
# మంజూరు చేయాలి:టీఎస్‌యుటీఎఫ్ డిమాండ్

**వనపర్తి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు పరుస్తున్న తొలిమెట్టు కార్యక్రమంలో బోధనోపకరణాలు, టీఎల్ఎమ్ తయారీకి ప్రత్యేక గ్రాంటును మంజూరీ చేయాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఆఫీసర్ బేరర్స్ సమావేశం అనంతరం వారు ప్రకటన విడుదల చేశారు. గతంలో బోధనోపకరణ తయారు చేసి వినియోగించడానికి ప్రతి ఉపాధ్యాయుడికి ప్రత్యేకంగా గ్రాంట్స్ మంజూరు అయ్యేవని కొన్నేళ్లుగా పాఠశాల నిర్వహణ గ్రాంటు పేరిట నిధులిస్తున్నప్పటికీ వాటి వినియోగానికి వివిధ నిబంధనలు ఉన్నాయని అన్నారు. తొలిమెట్టును విజయవంతంగా అమలు జరపడానికి టీఎల్ఎమ్ తయారు చేయడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు కోరారు. అదే విధంగా నేటి డిజిటల్ సాంకేతిక యుగంలో పిల్లలను డిజిటల్ ఉపకరణాలకు అతిగా అలవాటు పడకుండా




టీఎస్ యుటీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, కృష్ణయ్య

పిల్లలలో పఠనాభ్యసన సామర్థ్యాలు మెరుగుపడడానికి, పుస్తక పఠనాభిలాషను ప్రేరేపించడానికి బాలసాహిత్యానికి సంబందించిన మంచి పుస్తకాలను పాఠశాల గ్రంథాలయాలకు సరఫరా చేయాలని వారు కోరారు. 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో భౌతిక, జీవ శాస్త్రం పరీక్షలను రెండు రోజులు నిర్వహించాలని కోరారు.

# సీఐటీయు కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లో టీఎస్జీవోస్ సంఘంలో ఉన్న సీనియర్ నాయకులు బి.కవిత, పెద్దమందడి డి.రమాదేవి, కదుకుంట్ల భాగ్యలక్ష్మి తదితరులు 15 మంది గతంలో టీఎన్‌జీఓ లోకి వెళ్లి తిరిగి మాతృ సంస్థ సీఐటీయు లో చేరడం జరిగింది. నేడు అందరు ఒక్కటిగా ఉన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి సమక్షంలో సీఐటీయు కండువాలు కప్పి సంఘంలోకి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా పి.జయలక్ష్మి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సీఐటీయు అంగన్వాడీ యూనియన్ జిల్లా సీనియర్ నాయకులుగా పని చేసిన బి.కవిత, పెద్దమందడి డి.రమాదేవి, కదుకుంట్ల భాగ్యలక్ష్మి తదితరులతో సంఘం బలమైన ఉద్యమాన్ని నిర్మించింది. మళ్లీ నాయకులు తిరిగి రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సీఐటీయు మాతృ సంస్థ అని ఐక్యత కోసం కార్మికుల హక్కుల కోసం



సీఐటీయు పార్టీలో చేరుతున్న దృశ్యం

నిరంతరం పోరాడే సంఘం సీఐటీయు తప్ప వేరే లేదని తెలిపారు. బి.కవిత, రమాదేవి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల సీఐటీయు నుండి వీడి టీఎన్‌జీఓఎస్ సంఘంలో చేరి కొంతకాలం పని చేశామని కానీ బలమైన పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న సీఐటీయు తప్ప ఇలాంటి పోరాటం సంఘం లేదని కావున సీఐటీయులో మళ్లీ తిరిగి చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మందుకు మధ్య రాత్రి అనుమతితో మహిళలకు కంటనీరే..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మద్యం అమ్మరాలకు అర్ధరాత్రి, బార్ లకు, రెస్టారెంట్ లకు ఒంటిగంట వరకు అనుమతి మహిళల కంటనీరు పెట్టించటమేనని భారతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ శనివారం ఒక ప్రకనటలో విమర్శించారు. తాగి వారు అక్కడ పండగ చేస్తే భార్య, బిడ్డలు, ఇంట్లో కన్నీరు తాగాల్సిన పరిస్థితి ఆరోపించారు. ఇంటి పెద్ద తిరిగి వచ్చే వరకు ఏం ముంచుకోస్తుందో తెలియక జాగారమేనని అన్నారు. మహిళలకు కొత్త పండుగ సంబరం నీరు గారి పోతుందని అన్నారు. అతిగా తాగి ఇంట్లో మహిళలకు మరింత హింస తప్పదన్నారు. మద్యం మత్తులో ప్రాణ, మాన, ధన నష్టం జరిగితే ప్రభుత్వానిదే బాద్యత అన్నారు. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదాయం పై ధ్యాస మహిళల మంగళసూత్రాలపై ఉండకపోవడం తగదని అన్నారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ధర్నా..

**వనపర్తి రాజీవ్ చౌక్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద అయ్యప్ప సేవా సమితి వనపర్తి, హిందూ వాహిని వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేంజర్ల రాజేష్ ను కఠినంగా శిక్షించాలనివనపర్తి పట్టణంలోని హిందూ వాహిని, అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌక్ వద్ద బైరి నరేష్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రాజేష్ లను అరెస్టు చేసి పీడీయాక్ట్ కేసు నమోదు చేయాలని అదే విధంగా హిందూ మతంపై హిందూ దేవుళ్ల పై అసభ్యంగా మాట్లాడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని వనపర్తి శాఖ సభ్యులు, అయ్యప్ప సేవా సమితి వనపర్తి సభ్యులు, అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న అయ్యప్ప స్వాములు, హిందూ వాహిని సభ్యులు

# సేవా సామ్రాట్ అవార్డుకు ఎంపికైన బెస్త యాదగిరి..

**ఘనంగ వికలాంగుల దినోత్సవం ముగింపు వేడుకలు**

**జల్లాఘణపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో అంతర్జాతీయ వికలాంగుల ముగింపు ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బెస్త యాదగిరి శనివారం సేవా సామ్రాట్ అవార్డును వికలాంగుల హక్కుల చట్టం రాష్ట్ర కమీషనర్ శైలజ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. వికల్గాఉల కోసం స్వతంత్ర శాఖను ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని అన్నారు. గత కొంతకాలంగా దివ్యాంగులకు పరిష్కారం కానటువంటి భూ సమస్యలను పరిష్కరించి వారికి భూమిని అప్పగడించడం జరిగిందని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఏ సమస్య వచ్చినా ఒక్క పిటిషన్ కమీషనర్ కు అందజేస్తే వెంటనే పరిష్కారం మార్గాలు చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వికలాంగుల హక్కుల గురించి చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



సేవా సామ్రాట్ అవార్డు అందుకుంటున్న బెస్త యాదగిరి

వికలాంగులకు అందిస్తున్న సేవలను గుర్తించి సేవా సామ్రాట్ అవార్డు గ్రహీత బెస్త యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో తుడుం వ్యవస్థాపకులు రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు జయసింహ, లక్ష్మి, గణపతిటెంపుల్ చైర్మెన్ ముచ్చుకుర్తి ప్రభాకర్, డాక్టర్ చిక్క హరీష్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వీర రాఘవేందర్, సీడీఈ రాష్ట్ర అధ్యక్షులు గజ్జె పైడి కుమార్, ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దైనపల్లి మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగ్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ, శ్రీను, నాగయన శాంతి తదితరులు పాల్గొన్నారు.

# సహకారం పేరుతో స్వాహాకారం చేశారని రైతుల ఆందోళన

**ఉమ్మడి గండీడ్ మండల సహకార సంఘాల రుణాల మంజూరులో అంతా గోల్‌మాల్**

**రైతులకు తెలియకుండా తీసుకున్న డబ్బులకు రుణబాకీతో నోటీసులు**

**సహకార సంఘం ముందు నిరసన తెలియజేసిన రైతులు**

**గండీడ్, డిసెంబరు 31 ప్రభాత వార్త :** గండీడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తమకు తెలియకుండానే తమపేర్ల మీద అప్పు ఉన్నట్లు బాకీ జాబితాలను వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయం







నిరసన తెలుపుతున్న రైతు

గోడలపై జాబితాలను అతికించే వరకు వాళ్ల బాకీ తీసుకున్నట్లు తెలియదని, బాకీ లిస్టులను చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు వారికి జరిగిన అన్యాయం గురించి తెలియజేస్తూ శనివారం వివిధ గ్రామాల రైతులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. రైతులకు ఆర్థిక సహకారం అందించాల్సిన సహకార సంఘాలు, బడా బాబుల జేబులు నింపుకుని సంస్థలుగా మారాయని, చాలా సంవత్సరాల క్రితమే చనిపోయిన వ్యక్తుల మీద వేలకు వేలు బాకీ జాబితాలో ప్రత్యక్షమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై గండీడ్ సహకార సంఘం సీఈఓ ఆశన్నను వివరణ కోరగా అలాంటిదేమీ జరగలేదని, అలాంటి సమస్యలు ఎవరైనా మా దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి వనపర్తి జిల్లా
## మాజీ డీసీసీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ బహిష్కరణ..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఏఐసీసీ సూచనలు పాటించకుండా క్రమశిక్షణ కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి చిన్నారెడ్డిపై పరుష పదజాలాన్ని ఉపయోగించినందుకు పీసీసీ ప్రతినిధి తైలం శంకర్ ప్రసాద్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు చిన్నారెడ్డి ఒక ప్రకనటలో తెలిపారు. టీపీసీసీ డీసీఎ చైర్మెన్ చిన్నారెడ్డి వనపర్తి లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కాకుండా ఏఐసీసీ ఇచ్చిన ఆదేశాలను దిక్కరించడమే క్లియర్‌కట్ కేసు అని డీసీ అభిప్రాయపడినట్లు తెలిపారు. వీడియో క్లిపింగ్‌లు, డాక్యుమెంటరీ ఆధారాలను సభ్యులు పరిశీలించి, పార్టీ నుండి బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వంగూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** వంగూరు మండలం జాజాల గ్రామంలో గత ఐదు రోజుల క్రితం మృతి చెందిన కాశమ్మ కుటుంబానికి గ్రామ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి 50 కిలోల బియ్యం, రూ.4వేల ఆర్థిక సహయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు.



కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం...

**వెల్దండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని శంకర్‌కొండ తాండకు చెందిన నేనావత్ మణిపాల్ శుక్రవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని, మృతుడి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం మృతుడి కుటుంబాన్ని ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి చైర్మన్ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్‌నాయక్, నాయకులు దేశ్యానాయక్, గోపాల్, రాములు, ఘాన్సీరాం, రఘు, జీవన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**కొత్తకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పట్టణంలోని 11వ వార్డులో తోల ఎల్లన్న శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, తిరుపతయ్య ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



అనంతరం కౌన్సిలర్ తిరుపతయ్య మృతుని కుటుంబసభ్యులకు రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రామ్మోహన్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, ఆ వార్డు అధ్యక్షులు సిమెంట్ రాజు యాదవ్, మహేష్, కిరణ్, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ కన్స్యూమర్ ఫోరం మండల కమిటి ఏర్పాటు

**గద్వాల టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని



తుమ్మల చెరువు గ్రామంలో శనివారం జిల్లా కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు పి. చిన్నకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో వినియోగదారుడు మోసపోతే నష్టపరిహారం ఏ విధంగా పొందాలో వివరించారు. కల్తీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు సూచించారు. అనంతరం మండల కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా టి. శాంతన్న, ప్రధాన కార్యదర్శిగా గోవిందు, ఉపాధ్యక్షులుగా ఉమాపతి, సెక్రెటరీగా కె. నర్సింలు, కోశాధికారిగా డి.జయన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటి సభ్యులుగా ప్రభాకర్, యువరాజు, ఈదన్న, పెద్దగోవిందు, మల్లయ్య, కర్రెప్ప, ఎండి రఫీని ఎన్నుకున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై

**మల్దకల్, డిసెంబరు31 ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలను అందరు సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని మల్దకల్ ఎస్సై శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో సంబరాలు,



సమావేశాలు జరుపుకోకుండా ఆనందంగా జరుపుకోవాలని కోరారు. నిబందనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై శాఖాపరంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ఇతరులను ప్రమాదాలకు గురి చేయవద్దని, మల్దకల్ మండల పరిధిలో గ్రామాలలో నిరంతరాయంగా ప్రత్యేక నిఘాతో పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో ఇతరుల నుండి ఎటువంటి అంతరాయం, అసౌకర్యం కలిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సమరసింహారెడ్డికి
## ఆహ్వానం పలికిన దేవాలయ చైర్మన్

**మల్దకల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జనవరి 2న వైకుంఠ ఏకాదశి సందర్భంగా మల్దకల్ శ్రీ స్వయం భూలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనంతో స్వామివారిని దర్శించుకోవాలని



దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరావు శనివారం మాజీ మంత్రి డికె సమరసింహారెడ్డిని ఆహ్వానించారు. గద్వాలలోని ఆయన నివాసంలో ప్రహ్లాదరావుతోపాటు చంద్రశేఖర్‌రావు, గద్వాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

